# Jala Harathi Programme

తేది:07.09.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని హరప్పా భవనం వెనుక భాగంలో ఉన్న కుంట గత కొన్ని రోజులుగా కురిసిన వర్షంకు నిండి, కుంట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌డ్యామ్ పొంగిపొర్లుతున్నది. ఆంధ్రరాష్ట్ర మంతటా జలకళ ఉట్టిపడటంతో జలకళ ఉత్సవాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు పిలుపు మేరకు వర్సిటీలో జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు కుంట వద్ద నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు వనం–మనం కార్యక్రమాన్ని వర్సిటీలో దాదాపు 4500 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ మొక్కలను సంరక్షించుకోవడానికి ఈ కుంటలోని నీటిని సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, ఇంజనీరింగ్ డీఈ జె.భాస్కర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.





